నమస్తే తెలంగాణ
మెదక్
I | హైదరాబాద్, బుధవారం 5 జూన్ 2024 | MEDAK

ఉత్కంఠకు తెర

మెదక్ పార్లమెంట్‌లో నువ్వా.. నేనా అన్నట్లు పోటీపడిన పార్టీలు

- బీజేపీని వరించిన విజయం
- బీజేపీ అభ్యర్థి రఘునందన్‌కు 39,139 ఓట్ల మెజార్టీ
- రెండో స్థానంలో నిలిచిన కాంగ్రెస్
- మొత్తం ఓట్లలో బీజేపీకి 4,71,217, కాంగ్రెస్‌కు 4,32,078 ఓట్లు
- బీఆర్ఎస్‌కు 3,96,790 ఓట్లు
- పోస్టల్ బ్యాలెట్‌లోనూ బీజేపీదే పైచేయి



నర్సాపూర్ బీవీఆర్ఐటీలో ఫలితాలను వెల్లడిస్తున్న ఎన్నికల అధికారులు

సిద్దిపేట, జూన్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి): మెదక్ పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు సమీప కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుపై 39,139 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మూడోస్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నిలిచారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి గెలుపు ధ్రువపత్రాన్ని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అందుకున్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి బీజేపీ గెలవడంపై ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. మెదక్ పార్లమెంట్ కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠను నిలిపింది. పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని బీజేపీకి 4,71,217 ఓట్లు, కాంగ్రెస్‌కు 4,32,078 ఓట్లు, బీఆర్ఎస్‌కు 3,96,790 ఓట్లు వచ్చాయి. మొత్తం 23 రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా కాంగ్రెస్ అభ్యర్థి 2,7,14,21,22 రౌండ్లలో, బీఆర్ఎస్ 1,4,5,19 రౌండ్లలో మెజార్టీ సాధించగా మిగతా అన్ని రౌండ్లలోనూ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు మెజార్టీ సాధించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ బీజేపీ అభ్యర్థి మెజార్టీ సాధించారు. పోస్టల్ బ్యాలెట్ మొత్తం 14,315 ఓట్లు పోల్ కాగా వీటిలో కాంగ్రెస్ అభ్యర్థికి 4,179 ఓట్లు, బీజేపీ అభ్యర్థికి 7,440 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థికి 1,540 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 3,261 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఇన్‌వాల్యుడ్ కింద 307 ఓట్లు, రిజెక్టు కింద 665 ఓట్లు చెల్లకుండా పోయాయి. నోటాకు 35 ఓట్లు పోలయ్యాయి.

నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఓట్ల లెక్కింపునకు ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది

నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఓట్ల లెక్కింపులో పాల్గొన్న సిబ్బంది

రౌండ్ల వారీగా ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లు వివరాలు

రౌండ్లు	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్	మెజార్టీ	పార్టీ
01	19,477	20,754	22,296	1542	బీఆర్ఎస్
02	21,622	21,267	20,445	355	కాంగ్రెస్
03	22,174	23,365	20,914	1,191	బీజేపీ
04	19,125	19,668	22,198	2,530	బీఆర్ఎస్
05	19,689	21,721	21,772	51	బీఆర్ఎస్
06	18,633	25,222	18,391	6,589	బీజేపీ
07	22,148	21,717	17,743	431	కాంగ్రెస్
08	19,323	22,262	18,110	2,939	బీజేపీ
09	19,099	24,838	15,149	5,739	బీజేపీ
10	22,342	22,557	15,515	215	బీజేపీ
11	20,885	24,686	16,710	3,801	బీజేపీ
12	20,572	26,332	15,588	5,760	బీజేపీ
13	22,053	22,872	18,830	819	బీజేపీ
14	21,482	21,359	19,887	123	కాంగ్రెస్
15	21,866	22,526	20,516	660	బీజేపీ
16	20,807	22,065	19,525	1,258	బీజేపీ
17	21,587	24,207	20,816	2,620	బీజేపీ
18	20,569	20,750	19,789	181	బీజేపీ
19	18,306	17,873	18,315	09	బీఆర్ఎస్
20	13,546	15,197	13,798	1,399	బీజేపీ
21	10,667	9,666	9,475	1,001	కాంగ్రెస్
22	8,271	8,237	7,098	34	కాంగ్రెస్
23	3,656	4,636	2,370	980	బీజేపీ

ఎంపీ ఫలితాలతో నిరాశ చెందొద్దు

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, జూన్ 4: పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందొద్దని ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, 24 ఏండ్ల చరిత్రలో బీఆర్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు చూసిందన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిందని, ఎంపీ ఎన్నికల ఫలితాలతో నిరాశ చెందాల్సిన పనిలేదన్నారు. లక్షల మంది కార్యకర్తల ఆశీస్సులు, అభిమానంతో తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధాన ప్రతిపక్ష హోదాలో నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల హామీలు అమలు చేసేలా నిలదీస్తామన్నారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ, తమని తాము సంస్కరించుకుంటూ, భవిష్యత్తుపై సరికొత్త ఆశలు, ఆశయాలతో ముందుకు కదులుతామని చెప్పారు.

ప్రజాతీర్పును గౌరవిస్తున్నాం

రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- నాకు ఓటేసిన ఓటరు దేవుళ్లకు కృతజ్ఞతలు
- మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి

మెదక్, జూన్ 4 (నమస్తే తెలంగాణ): మెదక్ లోక్‌సభ స్థానంలో జరిగిన ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఓటమిని మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నానని తెలిపారు. ఎంపీగా విజయం సాధించిన రఘునందన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమికి కంగిపోకుండా ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు కొత్త అయినా ఎంతో ప్రేమతో పెద్దఎత్తున ఓటు వేసిన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటరుదేవుళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కేసీఆర్‌కు, గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన హరీశ్‌రావుకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ప్రతి కార్యకర్తకూ ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు కావడంతో జాతీయ పార్టీల ప్రభావంతో అనూహ్య ఫలితాలు వచ్చాయన్నారు. బీఆర్ఎస్‌కు గెలుపోటములు కొత్తవి కావన్నారు. పదేండ్లలో తెలంగాణను దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో ముందు నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. భవిష్యత్‌లో కోలుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతిఒక్కరికీ పాదాభివందనాలు



రఘునందన్‌రావుకు ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్‌రాజ్

- మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

మెదక్, జూన్ 4 (నమస్తే తెలంగాణ): తనను నమ్మి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతిఒక్కరికీ పాదాభివందనాలు చేస్తున్నానని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్ బీవీఆర్ఐటీలోని కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు వచ్చిన తర్వాత విజయకేతనం చూపుతూ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆనందోత్సాహాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. మెదక్ సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించి మెదక్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

కార్యకర్తలకు రుణపడి ఉంటా

జహీరాబాద్ ఎంపీగా గెలిచిన అనంతరం విజయ సంకేతం చూపుతున్న సురేశ్ షెట్కార్

- రాహుల్‌గాంధీ పాదయాత్ర, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గెలుపు
- జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ సురేశ్ షెట్కార్

పటాన్‌చెరు, జూన్ 4: కాంగ్రెస్ కార్యకర్తలకు రుణపడి ఉంటానని జహీరాబాద్ ఎంపీ సురేశ్‌షెట్కార్ అన్నారు. మంగళవారం పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యునివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారన్నారు. వారికి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేయడంతో కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరిగిందన్నారు. సీఎం రేవంత్ సహకారంతో ఎంపీగా గెలిచానని, సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. దేశంలోని ప్రజలను ప్రధాని మోదీ చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాహుల్‌గాంధీ సందేశం ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. మనది సెక్యూలర్ దేశమన్నారు. గంగాజమునా తెహజీబ్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. దళితులు, బీసీలు, మైనార్టీలు, ఎస్టీలు, అన్ని వర్గాలు కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించారన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆశలను నెరవేరుస్తానని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సురేశ్ షెట్కార్ సంబురాలు చేసుకున్నారు.

గెలుపోటములు సహజం

సంగారెడ్డి, జూన్ 4(నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో గెలుపోటములు సహజం. బీఆర్ఎస్ నుంచి జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బరిలో నిలవటం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఎన్నికల్లో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశాను. ప్రజలతో మమేకమయ్యాను. నా గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేశారు. వారందరికీ కృతజ్ఞతలు. నా కోసం ప్రత్యేకంగా ఎన్నికల ప్రచారం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజాసేవలో మాత్రం నిమగ్నమై ఉంటా.

– గాలి అనిల్‌కుమార్, జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి

జహీరాబాద్‌లో కాంగ్రెస్‌దే పైచేయి

46,188 ఓట్ల మెజార్టీతో సురేశ్ షెట్కార్ విజయం

- 5,28,418 ఓట్లు సాధించిన కాంగ్రెస్
- 4.82 లక్షల ఓట్లు సాధించిన బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్
- బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు 1,72,078 ఓట్లు
- పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకి అత్యధిక ఓట్లు

ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని చూపుతున్న జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్

సంగారెడ్డి, జూన్ 4(నమస్తే తెలంగాణ): జహీరాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పైచేయి సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ 46,188 ఓట్ల మెజార్టీతో సమీప బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌పై విజయం సాధించారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో జరిగింది. జుక్కల్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 1973 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగ్గా 12,25,045 మంది ఓట్లు వేశారు. ఎన్నికల అనంతరం 2,745 ఈవీఎంలను పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. మంగళవారం గీతం యూనివర్సిటీలో నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు జరిగింది. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరిగింది. ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేసి లెక్కించారు. జహీరాబాద్ పార్లమెంట్‌లో కనిష్టంగా 19 రౌండ్ల నుంచి గరిష్టంగా 23 రౌండ్ల వరకు లెక్కింపు జరిగింది. మొదట రెండు రౌండ్లు పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. ఆ తర్వాత వరుసగా ఈవీఎంల్లోని ఓట్లను రాత్రి 7గంటల వరకు లెక్కించారు. అనంతరం ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ గెలుపొందినట్లు ప్రకటించారు. సురేశ్ షెట్కార్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి నుంచి గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకి ఆధిక్యం

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యోగులు బీజేపీకి మెజార్టీ ఇచ్చారు. ఏడు అసెంబ్లీ నియోకవర్గాల్లో మొత్తం 11,650 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. ఇందులో నోటాకు 44 ఓట్లు పోలయ్యాయి. మరో 84 ఓట్లు రిజెక్టు అయ్యాయి. మొదటి రౌండ్‌లో 6,889 ఓట్లను, రెండో రౌండ్‌లో 4,761 ఓట్లను లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు 666 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లో 304, రెండో రౌండ్‌లో 362 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ రెండు రౌండ్లలో బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌కు 6,207 ఓట్లు పోలయ్యాయి. మొదట రౌండ్‌లో 3,716, రెండో రౌండ్‌లో 2,491 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌కు పోస్టల్ బ్యాలెట్‌లో 4,499 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లో 2,734, రెండో రౌండ్‌లో 2,491 ఓట్లు వచ్చాయి. మిగితా 17 మంది ఎంపీ అభ్యర్థులకు 150 ఓట్లు వచ్చాయి.

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పోస్టల్ ఓట్లతో కలిపి మొత్తం 12,25,027 ఓట్లను లెక్కించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్‌కు 5,28,418 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌కు 4,82,230 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు 1,72,078 ఓట్లు వచ్చాయి. సమీప బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్‌పై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ 46188 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సురేశ్‌షెట్కార్ మొదటి రౌండ్ నుంచి ఆధిక్యతను కనబరుస్తూ వచ్చారు. నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో అధికంగా మెజార్టీ వచ్చింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్‌కు సొంత నియోజకవర్గమైన ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాల్లో మెజార్టీ వచ్చినప్పటికీ మిగితా నియోజకవర్గాల్లో మెజార్టీ రాకపోవటంతో ఓటమి పాలయ్యారు. ప్రధాన పార్టీలతో పాటు ఎన్నికల బరిలో నిలిచిన మిగతా 17 మంది గుర్తింపు పొందిన, స్వతంత్ర అభ్యర్థులు డిపాజిట్ సైతం దక్కించుకోలేకపోయారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోవటంతో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్ ఓట్ల లెక్కింపు పూర్తికాకముందే మధ్యాహ్నం పోలింగ్ కేంద్రం నుంచి అసంతృప్తిగా వెళ్లిపోయారు. ఎంపీగా విజయం ఖాయం కావటంతో సురేశ్‌షెట్కార్ సాయంత్రం 6 గంటలకు కూతురు గిరిజాషెట్కార్‌తో కలిసి గీతం యూనివర్సిటీకి చేరుకున్నారు. 7 గంటల తర్వాత తన గెలుపును అధికారికంగా ప్రకటించటంతో ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి నుంచి సర్టిఫికెట్ తీసుకున్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం నుంచి బయటకు వచ్చాక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సంబురాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, కాంగ్రెస్ నేత చంద్రశేఖర్ తదితరులు షెట్కార్ వెంట ఉన్నారు.

కాంగ్రెస్‌కు 5,28,418 ఓట్లు

2024 జహీరాబాద్ పార్లమెంట్‌లో అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లు

పార్టీ	అభ్యర్థి	సాధించిన ఓట్లు	మెజార్టీ
బీఆర్ఎస్	గాలి అనిల్‌కుమార్	1,72,078	–
కాంగ్రెస్	సురేశ్ షెట్కార్	5,28,418	46188
బీజేపీ	బీబీపాటిల్	4,82,230	–

రుద్రారంలోని గీతం వర్సిటీలో ఓట్ల లెక్కింపును పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి జిల్లా రుద్రారంలోని గీతం వర్సిటీలో ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది

జహీరాబాద్ పరిధిలో నియోకవర్గాల వారీగా పార్టీలు సాధించిన ఓట్లు	అభ్యర్థి పేరు	జుక్కల్	బాన్సువాడ	ఎల్లారెడ్డి	కామారెడ్డి	నారాయణఖేడ్	అందోల్	జహీరాబాద్	పోస్టల్	మొత్తం
	అనిల్‌కుమార్(బీఆర్ఎస్)	20747	21267	20715	23285	28194	34186	23018	666	172078
	బీబీ పాటిల్(బీజేపీ)	61832	57459	79335	85610	58018	66118	67651	6207	482230
	సురేశ్‌షెట్కార్(కాంగ్రెస్)	63577	66348	63446	66527	78280	82612	103129	4499	528418

రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

పోలింగ్ ప్రశాంతంగా జరిగినందుకు పోలీస్ సిబ్బందిని ప్రశంసిస్తున్న సంగారెడ్డి ఎస్పీ రూపేశ్